విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 14, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

బ్రౌన్ గ్రంథాలయానికి 500 పుస్తకాలు బహూకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : కడప పట్టణం ప్రకాశ్ నగర్ లో ఉండే ఆం.ప్ర. దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ (ఎ.పి.ఎస్.పి.డి.సి. ఎల్) లో ఎస్.ఇ.గా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసి న మోక్షగుండం వెంకటసుబ్బయ్య మంగళవారం తన స్వగృహంలోని 500 పుస్తకాలను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. చింత కుంట శివారెడ్డి, సిబ్బంది నీలకంఠేశ్వర్‌లకు అందజేశా రు. సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ వెంకట సుబ్బయ్య బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో విజ్ఞానదీపిక, తెలుగులో పరిశోధన (ఆం.ప్ర.సాహిత్య అకాడమి రజతోత్సవ సంచిక), అరుణాచల మాహాత్మ్యం, నవజ్యోతి శ్రీకరుణా కర గురు, దవే ఆఫ్ ఇంటెలిజన్సి(జిడ్డు కృష్ణమూర్తి), ఆటో బయోగ్రఫీ ఆఫ్ యోగి తదితర గ్రంథాలున్నా యన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరిం చిన మోక్షగుండం వెంకట సుబ్బయ్యను యోగి వేమన విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్స లర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరి భూషణ రావు, ఎన్.రమేశ్ రావు, ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ...

సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణా రావు, డిఆర్ఓ సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా... సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు విశ్వక్షబంధంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. 2023 నవంబరు 1 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలో మొత్తంగా 15 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అయి విచారణ దశలో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కేసులలో ఎప్పటికప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలని అన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను సంబంధిత తాసిల్దారులు వెంటనే జారీ చేయాలని, దీనిని తగిన పర్యవేక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. స్పీడ్ కేసులలో త్వరితగతిన జడ్జిమెంట్ వచ్చేలా పోలీస్, న్యాయశాఖ పిపీలు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ.... జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల ప్రగతి, ఆయా అంశాలలో తీసుకున్న చర్యలపై డివిఎంసి సభ్యులు అడిగిన సందేహాలకు కలెక్టర్ మరియు ఎస్పి సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రాయచోటిలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాలో అన్ని మండలాలలో ఎస్సీ, ఎస్టీల స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమిటీ సభ్యులు కలెక్టర్కు విన్నవించారు. ఈ అంశాలను ప్రత్యేక దృష్టితో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో రాజంపేట ఆర్డీఓ మోహన్ రావు, డిఎస్పీలు మహబూబ్ బాషా, కేశప్ప, విఎన్ కే చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, న్యాయశాఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జిల్లా నిఘా పర్యవేక్షక కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఎపి జెఎసి ఉద్యమ కార్యాచరణను

విజయవంతం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎపి జెఎసి ఆధ్వర్యంలో ఉద్యమ శంఖారావం పూరించబోతున్నట్లు రాజంపేట తాలూకా జెఎసి చైర్మన్ యస్.వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట లోని ఎన్జీవో కార్యాలయం లో అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ప్రతినిధులతో ఉద్యమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ఉద్యోగులకు దాదాపు 23 వేల రూపాయలు బకాయి పడిందని అన్నారు. ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కావున ఉద్యమానికి సిద్ధం కావాలి అని అన్నారు. కార్యాచరణల భాగంగా రేపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలని తహశీల్దార్లకు మెమొరాండం ఇవ్వాలని కోరారు. 15,16 తేదీల్లో మధ్యాహ్న భోజన విరామం లో నిరసన ప్రదర్శన నిర్వహించాలనీ, 17 వ తేదీ రాజంపేట లో ర్యాలీ, ధర్నా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు హరి ప్రసాద్, చంద్ర శేఖర్ రెడ్డి,వరదయ్య, నాగరాజు,జమాల్ బాషా, రామాంజులు, లక్ష్మీదేవి, విజయ కుమారి,పి.విజయ కుమారి, జె.శ్రీదేవి,హరి ప్రసాద్ బాబు, మహేష్ మోడి, శ్రీనివాస రాజు,ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల ప్రశ్నలకు

ప్రభుత్వం సిద్ధమా !

నిరుద్యోగులతో ముఖాముఖి పోస్టర్‌ను విడుదల చేసిన శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిరుద్యోగుల ప్రశ్నలకు ప్రభుత్వం సిద్ధమా కార్యక్రమాన్ని ఈనెల 18 హరిత హొటల్లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గోడపత్రాలను మంగళవారం విడుదల చేశారు. నేరుగా నిరుద్యోగులతో తనతో పాటు కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి ముఖాముఖి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగులు విజయవంతం చేయాలని

-3లో

వైసీపీ మునిగిపోయే నావ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : వైఎస్ఆర్ సీపీ పార్టీ మునిగిపోయే నావ లాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డా.ఎన్.తులసీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్‌బాబు స్వగృహంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి మాట్లాడుతూ జగన్ పని అయిపోయిందని కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ప్రారంభమైందన్నారు. వైకాపాశ్రేణులారా! కాంగ్రెస్లోకి తిరిగి రండి రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేరుద్దాం అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోతుంది అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైకాపా పట్ల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. రైతులు రగిలిపోతున్నారు, మహిళలు మండిపోతున్నారు. ఉద్యోగులు ఉడికిపోతున్నారు, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారు, సర్పంచులు సరసల కాగిపోతున్నారు, కాంట్రాక్టర్లు కసిలో ఉన్నారన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులు, అవినీతి, అరాచక, జూద, గంజాయి, బూతుల, డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్‌గా తయారయింది అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్, సాండ్, వైను, మైను, ఎర్రచందనం, ఎర్రమట్టి, మాఫియాలు రాజ్యం ఏలుతున్నాయి అన్నారు. జగన్‌కు ఓటమి ఫోబియా పట్టుకుంది. జగన్ సభలు వెలవెలబోతున్నాయి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాస ముగిసింది. గత వైభవం తిరిగి ప్రారంభమైంది. మొన్న కర్ణాటకలో కాంగ్రెస్, నిన్న తెలంగాణలో కాంగ్రెస్ ,రేపు ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ అని ప్రజలు అంటున్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయం. ఈ ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని, అందుకోసం కాంగ్రెస్ పార్టీలోకి స్వగృహప్రవేశం చేయాలని వైకాపాశ్రేణులకు తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి కోవెలకుంట శ్రీనివాసులు, కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డి మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ఇంఛార్జిగా ప్రభాకర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విశ్వ మానవ అధికార పరిషత్ ఓల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ఎంఆర్ అన్సారి నుండి అన్నమయ్య జిల్లా ఇంఛార్జిగా గౌనూతల ప్రభాకర్ గంగమ్మతల్లి బత్యాల భవన్‌లో అందరి సమక్షంలో ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి అక్రమాలను అరికట్టడానికి కృషి చేస్తానన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానన్నారు. నాకు ఇచ్చిన అన్నమయ్య జిల్లా ఇంఛార్జి పదవికి న్యాయం చేస్తానన్నారు. త్వరలో పెద్దలను ఆహ్వానించి ఓ సమావేశం కూడ ఏర్పాటు చేస్తానన్నారు.

16న శ్రీబాబా గురుస్వామి ఆరాధన



విశాలాంధ్ర-కాశినాయన : ఈనెల16వ తేదీ శుక్రవారం శ్రీ బాబా గురుస్వాముల వారి 90వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కలగొట్ల వీరాస్వామి తెలిపారు. ఆరాధన సందర్భంగా 16వ తేదీ శుక్రవారం రాత్రి నాగేశ్వర భాగవతార్ బృందం వారిచే శ్రీ శాసవల చిన్నమ్మ నాటక ప్రదర్శన ఉందన్నారు. శుక్రవారం రాత్రి కీర్తిశేషులు పోతుగంటి బడే సాబ్ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పోతుగంటి బాలాజీఆరాధనకు వచ్చే భక్తుల కోసం ఉచిత భోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆరాధనోత్స వాలు ఘనంగా నిర్వహించుటకు సహకారం అందించిన దాతలకు నిర్వాహకులు వీరాస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఆరాధనకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

'జనంలో జనసేన' కి భారీ స్పందన

విశాలాంధ్ర రాజంపేట: రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని అన్ని మండలాలలో జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనంలో జనసేన కార్యక్ర మానికి ప్రజల నుండి భారీ స్పందన కనిపిస్తుంది. మంగళవారం జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కొమ్మివారిపల్లె, చుండువారిపల్లె, శవనవారి పల్లె, హరిజనవాడ, అరుంధతివాడ లలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్"ను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు బాలసాయి కృష్ణ , ముత్యాల చలపతి,కోలాటం హరికృష్ణ, గాజుల మల్లిఖార్జున ,బండ్ల నాగరాజు ,పూల మురళి,ముత్యాల వెంకటసుబ్బయ్య ,నరసింహ వర్ధంశెట్టి గురుప్రసాద్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

చెరువుకాంపల్లెలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె మండలం చెరువుకాంపల్లె గ్రామంలో మంగళవారం ట్రిబుల్ఐటీ కళ్ళాశాల వాలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్రోగ్రామ్ అధికారి విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రపరచారు. అలాగే విద్య ఆవశ్యకతను వారు ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని వారు ప్రజలకు స్పష్టంచేశారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గురువారంతో ముగుస్తుందని వాలంటీర్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

దొండ్లవాగు రమణమ్మ నేత్రదానం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందులకు చెం దిన దొండ్లవాగు రమణమ్మ మంగళవారం నేత్రదా నం చేశారు. పులివెందుల పట్టణంలో నివాసముం టున్న ఆమె సోమవారం రాత్రి మృతి చెందారు. మరణానంతరం ఆమె భర్త శ్రీనివాసులు, కుమార్తెలు శాంతి, శ్వేత, వైఎస్ జగనన్న దళం వ్యవస్థాపకురాలు భవ్యదొండ్లవాగులు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు సమాచారం అందించారు. దీంతో ఆయన టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్‌రఫిల తో కలిసి మృతురాలి స్వగృహం చేరుకుని రమణమ్మ పార్థివ దేహం నుంచి కార్నియాలను సేకరించారు. వాటిని హైదరాబాద్ అగర్వాల్ ఆసుపత్రికి పంపినట్లు రాజు వెల్లడించారు. రాజు మాట్లాడుతూ నేత్రదానంతో మరణించినా కూడా ఈ లోకాన్ని చూసే అవకాశం ఉంటుందని, అలాగే అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపు ఇవ్వడం మహా పుణ్య కార్యమవు తుందన్నారు. ఇది దేవుడు మనిషి ఇచ్చిన గొప్పవరమ న్నారు. కావున కుటుంబ సభ్యులు, మిత్రులు, సన్నిహి తులు ఎవరైనా మరణిం చినట్లు యితే సకాలంలో స్పందించి 9966509364 సెల్ నంబరును సంప్రదించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. రమణమ్మ నేత్రదానం చేసేందుకు సహకరించిన కుటుంబ సభ్యులకు సేవా సమితి కృతజ్ఞతలు తెలిపింది.

తొలిసారి నిన్ను చూసిన ఆ క్షణం..!

విధి నిర్వహణలో దిట్ట- కవితలు రాస్తూ ప్రశంసలు పొందుతున్న కానిస్టేబుల్ జయంతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పోలీసుస్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మరోవైపు రచన ప్రవృత్తిపై మక్కువ పెంచుకున్న జయంతి (డబ్ల్యు పిసి-2173) పలువురి మన్ననలు పొందు తోంది. జయంతి తాజాగా నేటి ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లిన కవిత చక్కర్లు కొడు తోంది. తొలిసారి నిన్ను చూసిన ఆ క్షణం..మరిచాను నన్ను నేను అను క్షణం- నేను నీకోసం వేచిన ప్రతి క్షణం.. మొదలైంది నాలో వీక్షణం-అంటూ మొదలైన ప్రేమ రెండు మనసులను కలుపుతుంది. ప్రేమ అనేది ఎప్పుడు ఎక్కడ ఎలా పుడుతుందో ఎందుకు ఎవరి మీద పుడుతుందో తెలియదు. అలా మొదలైన ప్రేమ రెండు హృదయాలను ఒకటి చేస్తుంది. కులం వేరైనా, మతం వేరైనా ఒకే బాటగా నిలుస్తుంది. కష్టాలు వచ్చినా, కన్నీళ్లు వచ్చినా, బాధలు వచ్చినా నిష్కలమైన ప్రేమతో ప్రేయసి ప్రియులు ఎక్కడ ఉన్నా క్షణమొగ యుగంలా తలుచుకుంటూ ప్రతిక్షణం ప్రాణం ఉన్నంత వరకు ఒకరిమీద ఒకరికి కలిగేది స్వచ్ఛమైన నిజమైన ప్రేమ అంటూ ఆమె వ్రాసిన కవిత రచయితలచే ప్రశంసలు పొందేందుకు కారణమైంది. జయంతి డిగ్రీ వరకు విద్యను అభ్యసించింది. 2009వ సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చింది. ఓ వైపు విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతూనే మరోవైపు మేధావి వర్గంతో సైతం శభాష్ అనిపించేలా కవితలు రాయడం విశేషం.

16న దేశవ్యాప్త సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలి

కరపత్రాల పంపిణీలో ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : కేంద్ర కార్మిక, రైతు,వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ పోరుమామిళ్ల పట్టణంలోని మహబూబ్ నగర్, గాంధీ బొమ్మ సెంటర్లో కరపత్రా లను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు, సఫా, పేరయ్య లు ప్రజాసంఘాల నాయకులతో సంయు క్తంగా మాట్లాడు తూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారి 5ఏళ్లలో 3 లక్షలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మోదీ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ మూలంగా పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయని, కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో 23లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న దేశంలో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగ భారత్ వెలిగిపోతుందని విమర్శించారు. ప్రతిరోజు దేశంలో మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యాలుగా మారాయని, దళితులను, గిరిజనులను, మైనారిటీలను రెండవ తరగతి పౌరులుగా మార్చేందుకు నిత్యం బీజేపీ ఐటి సెల్, మోడీకోసం భజన చేసే మీడియాలో విష ప్రచారం నిర్వహించబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లోని కార్మికులు, సంఘటిత అసంఘటిత, వ్యవసాయ కార్మికులు ఫిబ్రవరి 16 న కేంద్ర కార్మిక సంఘాలతో కలుపు కొని బంద్ లో పాల్గొని, ఆటో, హమాలి, పంచాయ తీ, మి డే మీల్స్, ఆశ, భవన నిర్మాణం, ఎలక్ట్రిషన్, గ్రీన్ అంబాసిడర్, అంగన్వాడి, వీఆర్ఏ, తోపుడు బండ్లు, చేతి వృత్తి సంఘాలు తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, కర్షకులు, నిరుపేదలు, కార్మి కులు, ప్రజా సంఘాల బాధ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి మండల సహాయ కార్యదర్శి కేశవ, హమాలి నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రహీం, రంగాచారి, ఓబులేసు పాల్గొన్నారు.

అహోబిలం లక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:పుణ్యక్షేత్రమైన అహో బిలం శ్రీ లక్ష్మి నర సింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా కలిసి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మంగళ వారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపించారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి వైకాపా తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 15న ప్రచారం ప్రారంభించాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి నిర్ణయించారు. ఈ నేపధ్యంలో మంగళ వారం ఎగువ మరియు దిగువ అహోబిలంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించు కున్నారు.

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పునగాని పాపయ్య

విశాలాంధ్ర-రాజంపేట : బిజెపి కిసాన్ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమతులైన కొత్త బోయినపల్లికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పునగాని పాపయ్యను ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు స్థాయి లోకేష్ తెలియజేశారు. బిజెపి పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం పాపయ్యను సాయి లోకేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు బిజెపి సముచిత స్థానం కల్పిస్తుందని, ఇందుకు తార్కాణమే పునగాని పాపయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు. బీసీ వర్గాలకు చెందిన పాపయ్య సముచితంగా గుర్తించడం ద్వారా బీసీ వర్గాలకు పార్టీ ప్రాధాన్యత ఇచ్చినట్లు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అలీ, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు వై.సురేష్ రాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, కార్యదర్శి అమృతవల్లి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 ప్రిలిమ్స్ వాయిదా వేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల తరువాత వివిధ శాఖలలోని ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 నోటిఫికేషన్ ఇచ్చి తక్కువ సమయం ఇచ్చారని దీంతో సిలబస్ పూర్తి కాదని పరీక్ష నెల రోజుల వాయిదా వేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ కోరారు. మంగళవారం ఏపీపీఎస్సీ చైర్మెన్ గౌతమ్ సవాంగ్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-2 సిలబస్‌లో మార్పులు తెచ్చారని, సిలబస్‌కు సంబంధించి ప్రామాణిక పుస్తకాలు లేవని, తెలుగు అకాడమీ వారు కూడ ముద్రించలేదని, సిలబస్ పూర్తి చేయడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని అన్నారు. ఏపీపీఎస్సీ ప్రణాళిక బద్ధంగా, క్రమబద్ధంగా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, కోచింగ్ సెంటర్లలో ఉంచి చదువుకునే స్తోమతలేని పేదలు లక్షల్లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారికి కనీసం నాలుగు నెలల సమయం ఇవ్వకపోతే వారందరికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఆంధ్రప్రదేశ్ సర్కిల్ తిరుపతిలో ఆరు నెలల పాటు గ్రూప్-2 ఉచిత కోచింగ్ కొంత మందికి మాత్రమే ఇస్తున్నారని, గ్రూప్-2 నోటిఫికేషన్ తరువాత అన్ని జిల్లా కేంద్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి 45రోజులు మాత్రమే కోచింగ్ ఇస్తున్నారని, ఈ నెల 45రోజులు మాత్రమే కోచింగ్ ఇస్తున్నారని అన్నారు. ఈ 45రోజుల్లో సిలబస్ పూర్తి కాదని, దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల వారు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతారని, కావున గ్రూప్-2 ఫిబ్రవరి 25న నిర్వహించకుండా నెల రోజులు వాయిదా వేయాలని కోరారు.

నీటి తొట్టిలో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర- మదనపల్లి : నీటి తొట్టిలో పడి రెండేళ్ల బాలుడు మృతి మృతి చెందిన సంఘటన మదనపల్లిలో మంగళవారం చోటుచేసు కుంది. మదనపల్లి మండలం లోని బెంగళూరు రోడ్డు, చిప్పిలిలో రెండేళ్ల బాలుడు నీటితోటి లో పడి మృతి చెం దాడు. బాలుని తల్లిదండ్రులు ఇంటిదగ్గర వదిలేసి కూలి పనులకు వెళ్లడంతో ఇంటి ముందు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు సంపులో పడి మునిగి పోయాడు. ఇంటివారు గమనించి బాలుని నీటిలో నుంచి వెలికి తీసి జిల్లా ఆస్పత్రికి తరలిం చగా ఆసుపత్రిలో పరీక్షించిన డాక్టర్లు అప్పటికే చనిపోయాడని తెలిపారు. చనిపోయిన బాలుని వివరాలు తెలియాల్సి ఉంది.

తుడుములదిన్నెలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర – మైదుకూరు : ఖాజీపేట మండలం తుడుములదిన్నె గ్రామములో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించడం జరిగనది.తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే సంక్షేమ పథకాలు మహాశక్తి పథకం కింద స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్ కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు.నేను రెండు సార్లు ఓడిపోయిన ఒక్కసారి నన్ను కూడా గెలిపించండి అని కోరడమైనది. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా నన్ను గెలిపించాలని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ కోరడమైనది.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్లోత్రా.ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి,రామ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జు సుబ్బయ్య వీరయ్య,జలీల్, ఖదీర్ ,వెంకటయ్య, కేకే బ్రదర్స్, నాగ శివరెడ్డి, ప్రతాప్, చిన్న, పుల్లయ్య నాయుడు, పిచ్చినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

మంచిరెడ్డిగారిపల్లెలో తెరుచుకోని ఆరోగ్య ఉప కేంద్రం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధి లోని మంచిరెడ్డిగారి పల్లె పంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రం గత కొన్ని నెలలుగా ఆరోగ్య ఉప కేంద్రం తెరవాలేదని గ్రామస్తులు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రతి గ్రామపంచాయతీలో ఒకటి ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్య అవసరాలకు ఉపయోగకరంగా ఉండేందుకు ఏర్పా టు చేయడం జరిగింది. అయితే గత కొన్ని నెలలుగా చేర్చుకోక పోవడంతో పలుమార్లు అధికారులకు గ్రామస్తులు తెలియపరిచిన ప్రయోజనం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు, ఏదైనా చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఉన్న రాయవరం ఆరోగ్య కేంద్రానికి కానీ లేక మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనిపై రాయవరం డాక్టర్ ను వివరణ కోరెందుకు చరవాణి ద్వారా స్పందించకపోవడం గమనార్హం.

సరెండర్ లీవ్‌ల ఎంక్యాష్‌మెంట్ విడుదల చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సరెండర్ లీవ్‌ల ఎంక్యాష్ మెంట్ ఎప్పుడు విడుదల చేస్తారంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియర్ (ఏఐటీ యూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మల్లి కార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ జనవరి 3 నుంచి 10వరకు జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మెలో వైసీపీ ప్రభుత్వం జరిగిన చర్చల్లో అంగీకరించిన డిమాండ్లలో సరెండర్ లీవుల సొమ్ము గ్రీన్ ఛానల్‌లో ఉందని, 10రోజుల్లో విడుదల చేస్తామని నమ్మిచ్చి సమ్మె విరమింపజేసిన ప్రభుత్వం నెల దాటినా విడుదల చేయకపోవడంతో నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిన్న, మొన్న నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారన్నారు. నేడు రాష్ట్ర మంతా ధర్నాలు చేపట్టామని, శానిటరీ ఎన్విరాన్ మెంట్‌లోకి మార్చిన డ్రైవర్లకు, యూజీడి వర్కర్లకు, పార్కుల్లో పనిచేస్తున్న నగర దీపికలకు పెంచిన వేతనాలు వర్తింపజేయాలన్నారు. సమ్మె ఒప్పందాల్లో ప్రభుత్వం కార్మి కులకు చెల్లించాల్సిన 1000 రూపాయలు మున్సిపల్ కార్మి కులకు అందివ్వాలన్నారు. ప్రొద్దుటూరు పురపాలక శాఖ లో ముగ్గురు ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్ అయ్యారని కానీ వారికి ఆ మేరకు వేతనాలు, అలవెన్సులు అంది వ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న యూనిఫాం, చెప్పులు, సబ్బులు, కుట్టుకూళ్లు కార్మికులను ఇవ్వాలన్నారు. సచివాలయాల వ్యవస్థ వచ్చినాక పనిలో కార్మికులు కనబడటం లేదని, అటెండెన్స్‌లె ఉన్నారని దీంతో పనిచేసే వారిపైన అదనపు భారం పడుతున్న దన్నారు. సత్వరం డివిజన్ కార్యాలయాల్లో మస్టర్ వేయడం ద్వారా పని చేయకుండా వేతనాలు పొందుతున్న దొంగలు బయటపడతారన్నారు. సమస్యలు విన్న మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, గురుమూర్తి, బొజ్జ ప్రసాద్, ప్రమీళ రాణి, నారాయణమ్మ పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా: పండ్రా రంజిత్

విశాలాంధ్ర -రాజంపేట : జనసేన పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పండ్రా రంజిత్ తెలియజేశారు. కడప జిల్లా జనసేన పార్టీ మొదటి కార్యకర్త మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కో-ఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్ ను జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వాహ ణ రాయలసీమ జోనల్-1 కమిటీ కో-కన్వీనర్ గా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నియామక ఉత్తర్వు లు జారీ చేశారు. 2024 ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్య క్రమాలు, సభలు నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా జోనల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రాయలసీమ -1, రాయలసీమ- 2 జోన్లుగా ఈ కమిటీలు పనిచేస్తాయి. ఈ కమిటీలలో రాయలసీమ జోనల్ -1 కమిటీ కన్వీనర్లను ఇంతకుముందే ప్రకటించిన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో 2014 నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న పండ్రా రంజిత్ కుమార్ ను రాయల సీమ జోనల్ -1 ఎన్నికల కార్యక్రమాల నిర్వాహణ కమిటీ కో-కన్వీనర్ గా నియమిం చారు. ఈ సందర్భంగా పండ్రా రంజిత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వాహణ రాయలసీమ జోనల్ కమిటీ కోకన్వీనర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటిస్తూ రాయలసీమ జోనల్ పరిధిలోని నియోజకవర్గాలలో జనసేన పార్టీ కార్యక్రమాలు, సభలు విజయవంతం అవ్వడానికి మరియు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని., జనసేన-టిడిపి పొత్తులో భాగంగా ప్రకటించబోయే అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర – కమలాపురం : కడప నగరంలోని బిల్టాప్ సమీపంలో పిఎన్ఆర్ ప్రాంణంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నారని మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేస్తూ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరవుతారని తెలిపారు.

యువకుడు దారుణ హత్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని డి.నేలటైరు పంచాయతీ పరిధిలోని మలగుడుపాడు గ్రామానికి చెందిన పిచ్చిరెడ్డి చిన్న కుమారుడు కుంచాల రామ్మోహన్ రెడ్డి(25) గత మూడు రోజుల నుండి కనబడటం లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన వారి బంధువులను విచారణ చేపట్టగా కొంతమంది మద్యం సేవించి రామ్మోహన్ రెడ్డిని అతి కిరాతకంగా రాళ్లతో కొట్టి హత్య చేసినట్లుగా దర్యాప్తు విచారణలో వెల్లడి అయ్యాయి అని పలు సమాచారాలు?. దీనిపైన బ్రహ్మంగారి మఠం పోలీసులు, మైదుకూరు డీఎస్పీ వంశీధర్ గౌడ్ ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్, దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడు తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్యకు గురైన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు మైదుకూరు నియోజికవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ వీరనారాయనరెడ్డితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించా రు. వీరి వెంట బి.మఠం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, వివేకానందారెడ్డితో పాటు పలువురు నాయకులు కుటుంబసభ్యులను పరామర్శించారు.

.. ప్రభుత్వ సిద్ధమా

(మొదటి పేజీ తరువాయి) కోరారు. ముందుగా గాయత్రి టవర్స్‌లో 36వ డివిజన్ యువత వైసిపి నుండి టిడిపిలోకి చేరగా, శ్రీనివాస్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, యువత టిడిపి గెలుపు కోసం శ్రమించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఏడాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, యువతకు ఆశ చూపి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా, జాబ్ క్యాలెండర్ విడుదల చేయక యువతను మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు 75% నెరవేర్చలేదని, ఈ ప్రభుత్వానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చేతకాదని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రం బాగుపడాలంటే, జాబు కావాలంటే, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందే అన్నారు.

టిడిపి గెలుపే లక్ష్యంగా అనితదీప్తి ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా టిడిపి మహిళా నాయకురాలు అనితదీప్తి విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం బొజ్జావారిపల్లిలో నియోజ కవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో టిడిపి మహిళా నాయకు రాలు దుద్యాల అనితదీప్తి తన అనుచరు లతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిం చి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. భవిష్యత్తులో పేద, బడుగు, బలహీన వర్గాల నిరుద్యోగ, యువతీ యువకుల భవిష్యత్తు ప్రధాన బాధ్యత చంద్రబాబునాయుడు, తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ సౌమ్యుడు నారా లోకేష్ బాధ్యత తీసుకున్నారన్నారు. ప్రపంచ దేశాలలో కెల్లా ఆంధ్రప్రదేశ్ ను చంద్రబాబునాయుడు అగ్రభాగాన నిలిపారన్నారు.మనం అందరం కలిసి సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్టాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంద న్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి నాగినేని వెంకటరమణ, యూనిటి ఇంఛార్జి నీలకంఠయ్య, శెట్టి గుంట సర్పంచ్ చంద్ర,దుద్యాల జయచంద్ర, మద్దిన గిరినాయుడు, మావిళ్ల సంతోష్, రవితేజ, మిట్టవీధి మధు, నగిరిపాటి సంతోష్,హరి,శ్రీధర్, పాల్గొన్నారు.

ఒపీయస్ అమలు చేసే వారికే మా ఓటు

విశాలాంధ్ర-పీలేరు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు కు ఎవరైతే ఒపీయస్ అమలుచేస్తారోవారికే మా ఓటు వేస్తామని నిర్ణయించి అందుకు అనుగుణంగా గోడ పత్రికను పీలేరు లో యూటీఫ్ నాయకత్వం ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్సి అమలు చేస్తానని ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు అన్ని సమావేశాల్లో కూడా చెప్పడం జరిగిందని యు టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డిపేర్కొన్నారు. చివరికి దాన్ని మోసం చేయడానికి సిపిఎస్ బదులు జి పిఎస్ అని ఏవేవో చెప్పడం దారుణమని అన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా ఓపిఎస్ అమలు చేసే పార్టీకి మేనిఫెస్టోలో షేర్ చేసే పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించడం జరిగింది. ఆ విధంగా ఉద్యోగులకు జరిగినటువంటి అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉన్న అధికారులతో అణిచివేయడానికి ప్రయత్నం చేసిన ఏమాత్రం జంకాకుండా యూటీఫ్ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి అన్నారు అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి అక్రమ భాష చంద్రశేఖర్ రాధాకృష్ణ కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యం మస్తాన్ వెంకటరమణ సుధాకర్ వేణుగోపాల్ పాల్ అన్నయ్య ముని రెడ్డి పేరయ్య వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రజా సంక్షేమానికి అవరోదాలు

విశాలాంధ్ర-పీలేరు: సరైన వయసులో వివాహం, మంచి దాంపత్యానికి బలమైన పునాది లాంటిదని తలుపుల పి. హెచ్.సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి వలస కూళీలకు హితవుపలికారు.మంగళవారం బండ్లవంక మరియు బోడుమల్లవారిపల్లి పరిసరల్లో , ఇటుకలు తయారుచేసే ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, కిశోర్ బాలికలకు ఆరోగ్య పరిక్షలు,ఆరోగ్యసూచన సలహాలిచ్చారు.డాక్టర్ రమేష్ రెడ్డి వారి నివాస ప్రాంతాల్లో "బాల్యవివాహాలు-అనర్థాలు" అంశంపై డాక్టర్ వారి సిబ్బందితో కలిసి అవగాహనకల్పించారు.బాల్యవివాహాలవల్లవ్యక్తులు,కుటు ంబం, అటు సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని, ముక్యంగా ఆడబిడ్డ బాల్యదశను, బాల్యహక్కులను, చదువును,కోల్పోతారని, చిన్న వయస్సులో గర్భందాల్చ డం, రక్తహీనత,మాత శిశు మరణాలకు దారితీయడం లాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని,కావున అందరం అవగాహన కలిగి,బాల్యవివాహ చట్టానికి చేయూత నిచ్చి, బాల్యవివాహాలు అపుదాం అనిరక్తహీనత నివారిని మరియు బలానిచ్చే టానిక్,పౌడర్స్ ని వారికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో హెచ్ ఇ. కొండయ్య ,హెచ్ వి కుసుమ,ఎ యన్ యం రేణుక,భార్గవి,సి హెచ్ ఓ. రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ బూతులను పరిశీలన :డీఎస్పీ

విశాలాంధ్ర - కమలాపురం : సార్వ త్రిక ఎన్నికల్లో మరి కొద్ది రోజుల్లోప్రారం భం కానున్న దిశలో పోలింగ్ బూతులు పరిశీలన కార్యక్రమంలో భాగంగా కడప దిశ డిఎస్పి రమాకాంత్ మంగళవారం నగరంలోని ఐసిడిఎస్ ఆవరణంలో గల పోలింగ్ బూతులను పరిశీ లించారు. ఆయన రెవెన్యూ అధికారుల ను ఏవైనా సమ స్యలు ఉన్నాయా అనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

సంఘటిత, అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంఘటిత, అసంఘటిత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర కార్మికశాఖ నుంచి వచ్చే అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రొద్దుటూరు నియోజవర్గ అభివృద్ధి వేదికగా కార్మిక శాఖ అధికారులను ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతు పెండింగ్ లో ఉన్న డెలివరీ మరియు డెత్ క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని, అలాగే లేబర్ పాలసీలను అమలు చేయడంతో పాటు భవన నిర్మాణ కార్మికులుగా గుర్తింపు పొందిన వారికి ఆయా రంగాల వారీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పనిముట్లను అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను ఇచ్చి ఆర్థికపరంగా ఆదుకోవాలని అన్నారు. కార్మిక శాఖలో ఉన్న అధికారి సిబ్బంది కొరతను తీర్చడంతో పాటు సంఘటిత అసంఘటిత కార్మికులు నియోజకవర్గం పరిధిలో సర్కిల్ వన్ సర్కిల్ టు వారిగా గుర్తించి చైతన్య పరుస్తూ అర్హులైన వారికి ఆయా రంగాల వారీగా లేబర్ కార్డులను ఇవ్వడంతో పాటు యాజమాన్యం వారి చేత లేబర్ పాలసీలను అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్పందించిన కార్మిక శాఖ కార్యాలయ అధికారులు తక్షణమే సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి సంఘటిత, అసంఘటిత కార్మికులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో న్యాయ రంగం నరసింహారెడ్డి, పారిశ్రామిక రంగం రవి, చేనేత రంగం కంకర శ్రీను, భవన నిర్మాణ రంగం పెయింటర్ కార్మికుడు అంజి పాల్గొన్నారు.

నగరంలోని మూడో వార్డులో వైసిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని మూడో వార్డులో మంగళ వారం వైఎస్ఆర్సిపి నగర వైస్ చైర్మన్. మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి మహమ్మద్ సాదిక్ పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి యువ నాయకుడు ఇస్మాయిల్ వార్డ్ కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచా రం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నవరత్నాల తో పాటు అనేక సంక్షేమ పథకాలను పేద మధ్యతరగతి కుటుం బాలకు అందించడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే పి రవి రెడ్డి పార్లమెంటు సభ్యుడు అవినాష్ రెడ్డిని అఖండ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆవార్డు ప్రజలను కోరారు. అంతకుముందే నాయకులు వార్డులోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారద గఫార్, ఇర్ఫాన్ భాష వర్క్ బోర్డ్ సభ్యుడు షావల్లి మాజీ సర్పంచ్ దేవదానం. జావిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల ప్రజలతో పాటు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల త్రాగునీటి అవసరాల కోసం బ్రహ్మంసాగర్‌లో ఉన్న నీటిని నిల్వ చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. బ్రహ్మంసాగర్ నీటిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ నీటిని త్రాగునీటి అవసరాలు తీరిన తర్వాతనే ఇతర అవసరాల కోసం నీటిని తరలిం చాలని, ప్రస్తుతం బ్రహ్మంసాగర్‌లో మూడు టీఎంసీలకు తక్కువగానే నీళ్లు నిల్వ ఉన్నాయని, ఆ నీటిని ప్రజలు త్రాగు నీటి అవసరాల కోసం నిల్వచేయాలని లేకపోతే రాబోవు వేసవికాలంలో ప్రజలు దాహంతో అల్లాడిపోతారన్నారు. ప్రస్తుతం బ్రహ్మంసాగర్ మంచినీటి పథకం ద్వారా మండ లంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచి నీరు గత 3రోజులుగా సరఫరా లేదన్నారు. ప్రస్తు తం మైలవరం ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నా యని అక్కడి నుండి ఆర్ టిపిపికు తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేయాలన్నారు. అధికార ప్రజాప్రతినిధులు బ్రహ్మంసాగర్ నీటిని పరిశీలించి ప్రజల పక్షాణ నిలబడాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. వారం రోజుల్లో త్రాగునీటి అవసరాలకు మినహా ఇతర అవసరాల కోసం తరలించే నీటిని నిలుపుదల చేయాలన్నారు. లేనిపక్షంలో బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో త్రాగునీటి అవసరాల కోసం భారీ ఉద్యమం చేపడతామని అన్నారు.

రాయలసీమలో ఫ్యాక్షన్ లేనప్పుడు ఫ్యాక్షన్ జోన్ ఎందుకు ?

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 1980-90 దశకాల్లో రాయల సీమలో రాజకీయాల కోసం హత్య లు, గొడవలు ఉండేవని, అప్పటి రాజకీయ నాయకుల అవసరాల కోసం ప్రజలను వర్గాలుగా విడగొట్టి రాజకీయాలు చేశారని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు అర్థం చేసుకొని ఈ హత్యలకు, గొడవలకు పోవడం లేదని, అప్పటి అవసరాల దృష్ట్యా 1996లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఫ్యాక్షన్ జోన్ పెట్టారని, ఇప్పుడు ఎటువంటి ముఠా, గొడవలు లేవని, తక్షణం ఈ ఫ్యాక్షన్ జోన్ తీసివేయాలని, ఫ్యాక్షన్ అనే పదాన్ని నిషేధిం చాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని మైదుకూరు రోడ్డులో రాయలసీమ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఫ్యాక్షన్ అనే పదం రాయలసీమలో మాత్రమే ఉందని, హత్యలు, గొడవలు, ముఠా కక్షలు అన్ని ప్రాంతాలలో అన్ని దేశాలలో ఉన్న రాయలసీమకు మాత్రమే ఈ ఫ్యాక్షన్ అనే పదం వల్ల చాలా అనర్థాలు జరిగాయని, ఫ్యాక్షన్ అనే పదాన్ని బూచిగా చూపుతూ రాయలసీమకు నీచంగా చిత్రీకరిస్తూ చాలా సినిమాలు వచ్చాయని, రాయలసీమలో పరిశ్రమలు పెట్టా లంటే భయపడ్డారని, ప్రస్తుత రాయలసీమ నిరుద్యోగులకు ఇది ఒక శాపంగా ఉందని, నిత్యం కాల్పులు జరిగే అమెరికా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లాంటి దేశాలలో కూడ ఈ ఫ్యాక్షన్ అనే పదం లేదని, రౌడియిజానికి, గుండాయిజానికి పెట్టింది పేరైన విజయవాడలో కూడ ఈ ఫ్యాక్షన్ అనే పదం లేదని, రాయలసీమను కించపరిచే ఈ ఫ్యాక్షన్ జోన్ వెంటనే తీసివేసి ఫ్యాక్షన్ అనే పదాన్ని నిషేధించి రాయలసీమ ప్రజలను గౌరవంగా ఉండేలా చూడాలని ఈ సంధర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాలుబాల మనోహర్‌బాబు, రాయలసీమ విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు హరి పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గ కేంద్రం పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొత్తగా ఎంపికైన ఒక టీచర్ కు, ముగ్గురు హెల్పర్లకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి చేతులమీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధ నలకు కట్టుబడి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో కంప చెట్లు తొలగింపు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని జంబాపురం నుంచి జే. కొత్తపల్లికు వెళ్లే ప్రధాన రహదారిలోని కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి సొంత నిధులతో కంప చెట్లు తొలగించారు. మం గళవారం ఎమ్మెల్యే పి రవి రెడ్డి ఆదేశాల మేరకు జంబాపురం సర్పంచ్ ఇంది రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎమ్మెల్యే పిఎ కిషోర్ కుమార్ రెడ్డిల పరిరక్షణలో జెసిబి యంత్రా జంబాపురం నుంచి జే .కొత్తపల్లె వెళ్లే దారితోపాటు. పంట పొలాలకు వెళ్లే దారి లోనూ కంపచెట్లు తొలగించారు. ఆ రహ దారి గుండా వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడేవారు ఆ పిచ్చి మొక్కలను తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నపించిన ప్రయత్నం లేకపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో కంపచెట్లు తొలగించి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

అరుణాచలేశ్వరుడికీ సాయినాథ్ శర్మ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కమలాపురం : తమిళనాడు రాష్ట్రం లోని అరుణా చలేశ్వరుడు ఆల యం లోని దేవత మూర్తులకు సాయి నాథ్ శర్మ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయంలోని ప్రధా న అర్చకులు వేద పండితులు వేద అశోక్ గురుకుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు తో పాటు శివ పార్వతి పరమేశ్వరులకు ప్రత్యేక అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. అంతకుముందే ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయబద్ధంగా సాయినాథ్ శర్మ ఆలయ సంబంధిత వెండిదండాన్ని అందజేసి ఆలయ ప్రత్యేకత ఆయనకు వివరించారు.

ఎన్నారై టీడీపీ రాయలసీమ స్పోక్స్ పర్సన్‌గా చెంచు వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: ఎన్ఆర్ఐ తెదేపా యూఎస్ఏ సెయింట్ లూయిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఉన్న గాలివీడు మండలానికి చెందిన చెంచు వేణు గోపాల్ రెడ్డిని(ఎన్ ఆర్ ఐ) రాయలసీమ టీడీపీ పార్టీ స్పోక్ పర్సన్ గా నిమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, చంద్రబాబును మళ్లీ సీఎంని చేయడమే లక్ష్యమన్నారు.ప్రజా సమస్యల మీద, ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంశాల మీద, అవగాహన పెంచు కోవటానికి, పార్టీ యొక్క సిద్ధాంతాలను, లక్ష్యాలను, విధి విధానాలను ప్రజలలోకి తీసుకువెళతానని అన్నారు. కార్యకర్తలకు పార్టీకి అండగా నిలబడి, ప్రజల కష్టాలు, అవసరాలు తెల్సుకొని, వారికి నిత్యం అందుబాటులో వుండి, పార్టీ పైన ప్రజలకి నమ్మకం కల్గించి, దాన్ని ఓటు రూపంలో మార్చి, 'తెలుగుదేశం పార్టీని విజయ తీరాలకు చేర్చాలని అన్నారు. స్పోక్ పర్సన్ గా నియమించినందుకు పార్టీ అధి నాయకత్వం టీడీపీ అధినాయకత్వం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కు , టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు ,ఎన్నారై టీడీపీ ప్రతినిధులు కోమటి జయరాం, వేమన సతీష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ ఆర్ ఐ యూ ఎస్ ఏ టీడీపీ రాయలసీమ మీడియా అధికార ప్రతినిధి గా ఎన్నికైన సందర్భంగా చెంచు వేణు గోపాల్ రెడ్డికి పలువురు టీడీపి నాయకులు అభినందనలు తెలియజేసారు.

కొండంత అండగా సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోం దని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో పది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ 16.48 లక్షలు విలువ చేసే చెక్కులను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయినవారికి ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్ కొండంత అండగా నిలుస్తున్నారన్నారు.బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిది ఆర్థిక భరోసానిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సహకారాన్ని మరువలేమని సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులు పేర్కొన్నారు. తమకు ఆరోగ్యాలు బాగలేక ,వైద్యానికి అప్పులు చేసి ఖర్చులు పెట్టుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నారన్నారు. తమకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్, ఎంతో సహకరించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, కౌన్సిలర్ సాదక్ అలీ, సర్పంచ్ ఉమాపతి రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మా అమరనాధ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, కో ఆప్షన్ సయ్యద్ అమీర్, తిరుపాల్ నాయుడు, వసంత శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి రఘు, సర్పంచ్ అమరనాధ రెడ్డి,ఎంపిటిసి కాకులపల్లె రమణా రెడ్డి,లయన్ అశోక్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం చెర్లోపల్లి గ్రామంలో వెలిసియున్న శ్రీరెడ్డెమ్మ దేవత దేవస్థానమునకు సంబంధించి తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కునకు రెండవసారి దేవదాయశాఖ తనిఖీదారు రవి కిరణ్ కుమార్ రెడ్డి పర్య వేక్షణలో నిర్వహించిన వేలం పాట నందు రూ.15, 50,000/లు వచ్చినది. గత సంవత్సరం వేలం పాట రూ.27, 01000/లు కన్నా తక్కువ వచ్చినందున వేలం పాట 23.02. 2024 వ తేదీకి వాయిదా వేయడమైనదని ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మంజుల తెలియజేశారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకొని త్వరగా డిమాండ్స్ పరిష్కరించాలని ఆశిస్తున్నాము . ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసనగా ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ఏపీ జెఎసి వైస్సార్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, ఏ పి యన్ జి వో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ అన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్ష నర్లు ప్రభుత్వానికి ఎంతగా సహకరిస్తున్నప్పటికీ ప్రభు త్వం నుండి సరైన స్పందన లేకపోవటంతో పోరుబాట పట్టక తప్పలేదు. మా ప్రధానమైన డిమాండ్లు ఇలా ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న రెండవ డిఎ వెంటనే విడుదల చెయ్యాలి సిపిఎస్ డిఏ బకాయిలు 90 శాతం నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కాం ట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలి. ఔట్సోర్సిం గ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి మరియు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అన్ని నెట్వర్క్ ఆసుపత్రుల లో ఈ హెచ్ ఎస్ కార్డ్ ద్వారా పూర్తి నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ ల సాధనకై తాలూకా, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఉద్యమ కార్యాచరణ ను రూపొందించటం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏపీ ఎన్జీవోస్ నాయకులు తిమారెడ్డి, నిత్యపూజయ్య,ఇరిగేషన్ యన్జి వో అసోసియేషన్ జిల్లా ఉపా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రటరీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటరమ రాజు, యన్ సిసిజోనల్ సెక్రెటరీ రాజగోపాల్ రెడ్డి, వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్, అగ్రికల్చర్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గౌరీ, జోతి,మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా యన్. జి. వో నాయకులు, టీ. శ్రీ నివాసులు, నరేంద్ర, బాలపులయ్య,సిటీ కార్య దర్శి సైలేశ్వర్ రెడ్డి,పద్మనాబ రావు,సిటీ మహిళా కన్వీనర్ ఏ. కె. పద్మజ, జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు రాధకృష్ణ,సుబ్బ కృష్ణ పాలొగొన్నారు ఇరిగేషన్ యన్ జి వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రటరీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటరమరాజు, యన్ సిసి జోనల్ సెక్రెటరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్, రాజగోపాలరెడ్డి, నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గౌరీ, జోతి,మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా యన్. జి. వో నాయ కులు, టీ. శ్రీనివాసులు, నరేంద్ర, బాలపులయ్య, సిటీ కార్య దర్శి సైలేశ్వర్ రెడ్డి,పద్మనాబరావు,సిటీ మహిళా కన్వీనర్ ఏ. కె. పద్మజ. బద్వేల్ నరసింహ రెడ్డి, నాగలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణీకి రక్తదానం

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: అన్నమయ్యా జిల్లా రాయచోటి పట్టణం ప్రక్కన వీరబల్లి ఏరియా కి చెందిన గర్భిణీ స్త్రీ కి అత్యవసర పరిస్థితుల్లో రక్తము అవసరం అని వైద్యులు సూచించడంతో పేషెంట్ తాలూకా వారు ఏ పాజిటివ్ రక్తము అవసరం కాగా ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌కు తెలిపారు. సంస్థ వారు వెంటనే స్పందించి ఫాహద్, బాబ్జి, అశోక్ అనే యువకులచే స్వచ్ఛందంగా రక్తదానం చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, కమిటి సభ్యులు సమీర్, అబుజార్ పాల్గొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పిలుపునిచ్చారు.

16న గ్రామీణ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ ,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావల్సిన అవసరం ఉందని, 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి కోరారు. ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం రాయచోటి సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26,000 చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం రూ.600 చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధంలేకుండా పంట రుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16 దేశవ్యాప్త గ్రామీణ బంద్ లో స్వచ్ఛందంగా రైతులు, కార్మికులందరూ పాల్గొనడం ద్వారా మోదీ కార్పొరేట్ అనుకూల, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించేందుకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎల్ నరసింహులు, లీలావతి, నాగేశ్వరి, సరోజనమ్మ, ఎం ఎస్ రాయుడు, సికిందర్, గాలి చంద్ర,గంగాధర్, సలీం భాష, వేణు గోపాల్ రెడ్డి మురళి, సురేష్ కుమార్,దేవా, మస్తాన్, నరసింహులు, పాల్గొన్నారు

శ్రేణులతో అసమ్మతినేత సమాలోచనలు

- సైకిల్ ఎక్కనున్న మండల ఎంపీపీ ఇన్‌చార్జి, పోతిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ రమాదేవి

- టిడిపి యువ నాయకుడు, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్‌తో బేటి కానున్న రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైసిపి అసమ్మతినేతగా ముద్రపడిన పోతిరెడ్డి త్వరలో విపక్ష టిడిపి పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం అవుతుంది. అట్లూరు, బద్వేల్ లలోఆయన కార్యాలయాన్ని కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తరచూ కార్యాలయానికి వస్తున్న రెడ్డయ్య అనుచరులు శ్రేణులు హితులు, సన్నిహితులతో రాజకీయ వ్యూహంపై సమా లోచన కొనసాగి స్తున్నారు.అందులో భాగంగా గత నెల రోజుల నుండి ఆయన పలువురితో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు గత నెల 29వ తేదీన పోరుమామిళ్ల వైసిపి నియోజకవర్గ అసమ్మతినేత నల్లేరు విశ్వనాథరెడ్డి ఎస్టేట్లో కూడా వారితో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ చర్చించారు. ఇటీవల జనవరి 13వ తేదీనఅట్లూరు క్రాస్ రోడ్లులో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధా హాజరు కాగా అలాగే జనవరి 27వ తేదీన వైయస్సార్ ఆసరా సంబరాలుకార్యక్రమానికి దళిత మహిళ ఎంపీపీ రమాదేవిని ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డియ్యనుకూడా ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు పాల్గొన్న కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం అందులో భాగంగానే గత నెల రోజుల నుండి రహస్యంగా బద్వేల్ కడప పట్టణంలో రెండు మూడు దఫాలు విందు సమావేశం కూడా జరిపినట్లు రహస్య సమాచారం. తెలుగుదేశం పార్టీ బద్వేల్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచురి, సూర్యనారాయణ రెడ్డి మరో కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కే వి సుబ్బారెడ్డి, మండల సీనియర్ నాయకులునందగోపాల్ రెడ్డి ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డిలతో నేడు మంగళవారంభేటీ అయినట్లు నేడొ, రేపొ సైకిల్ ఎక్కను నట్లు సమాచారం. టిడిపి తీర్థం పుచ్చుకునే అవకాశాలు ఉన్నట్లు ఆయన సన్నిహి తులద్వారా తెలుస్తుంది. భారీ ఎత్తున తనదైన శైలిలో సుమారు 1000 నుంచి 2000 మందికి డిన్నర్ ఏర్పాటు చేసి బ్యాండ్ మేళాలతో ఘనంగా సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగాచేస్తున్నారు. పోతిరెడ్డి రెడ్డయ్య రాజకీయంగా నిన్న మొన్నటి వరకు అధికార వైసీపీలో మండలంలో క్రియాశీలంగా కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి వర్గంగా వ్యవహరించారన్న ప్రచారం జరుగుతోంది అందువల్ల ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు దూరం పెట్టారన్న బహిరంగ రహస్యం.రెడ్డయ్య మండల అధ్యక్షురాలు రమాదేవి వారి అనుచర వర్గం వైసీపీని వీడి టిడిపిలో చేరితే టిడిపి భారీగా లబ్ది చేకూరే అవకాశం ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు ఇటీవల రెడ్డయ్యతో జరిగిన భేటీలో కొల్లు వెంకట సుబ్బారెడ్డి, బుర్రి రాజాయాదవ్, చాట్ల ఎల్లయ్య, తిరుపాల్, ఉపతి సుబ్బారెడ్డి, బోవిల్లనర్సారెడ్డి ,అగ్రహారం నర్సారెడ్డి, పొత్త పి నరసింహ, పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి,రెండా చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి పొత్త పిపెంచలయ్య, దుస్సుతల.ప్రతాపరెడ్డి, దుస్సుతల.విష్ణువర్ధన్ రెడ్డి ఇద్దరు సర్పంచులు ఇద్దరు ఎంపీటీసీలతో పాటు మండలంలోని 12 గ్రామ పంచాయతీ లోని సుమారు 300 కుటుంబాలు చేరేందుకు భారీగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

రెడ్డయ్య రాజకీయ నేపథ్యం: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి రెడ్డయ్య అబ్బ, తండ్రి పార్టీలో ఉంటూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం జగన్ వెంట నడుస్తూ గత ఎన్నికల్లో మండల ఉపాధ్యక్షురాలుగా పోతిరెడ్డి భాగ్యమ్మను ఏకగ్రీవంగా, ఈసారి ఎన్నికల్లో అట్లూరు ఎంపీపీ ఎస్సీకి అవకాశం రావడంతో రెడ్డయ్య తన మార్కును బలాన్ని ప్రదర్శించి అట్లూరు ఎంపీపీ గా రమాదేవిని ఏకగ్రీవం చేయడంలో సిద్ధహస్తుడని రెడ్డయ్య నియోజవర్గంలో పేరు తెచ్చుకున్నారు. మండల ప్రజల గుండెచప్పుడు కార్యకర్తల సంక్షేమానికి మానవత్వం జోడించి ఆపద్బాంధవుడు అని చెప్పడంలో సందేహం లేదు కార్యకర్తలకుఏ కష్టం వచ్చినా తన సొంత నిధులతో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో పార్టీలులకు అతీతంగా ముందుకు సాగిన వ్యక్తి రెడ్డయ్య పార్టీలో ఉన్న చిన్న అసమ్మతులను తొలగిస్తూ అందరు చూపు పార్టీని ఏక తాటిపైకి తెచ్చేందుకు కృషి చేయగల వ్యక్తి మండలంలో ఏకైక నాయకుడు ఆయనేనని చెప్పడం లోసందేహం లేదు.

మదనపల్లిలో బాలుడు అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లిలో ఓ నాలుగేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. పట్టణంలోని బెంగుళూరు రోడ్డు చిప్పిలికి చెందిన నాగరాజు భార్య మయూరి ఏడాదికృతం భర్తను వదిలేసింది. నాలుగేళ్ల హరన్ సాత్విక్‌ను వెంట తీసుకుని చిపిలికి చెందిన శివ శంకర్ రెడ్డి దగ్గరకు వచ్చి సహజీవనం సాగిస్తోంది. కుమారుని ఇంటి పట్టని వదిలేసి మయూరి పట్టణంలోని వద్దు కానానికి విధులకు వెళ్లింది. ఇంటి పట్టిన ఆడుకుంటున్న నాలుగేళ్ల హరన్ సాత్విక్ స్థానికంగా ఉన్న ఓ నీటి సబ్బులు అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాలుడు అప్పటికే చనిపోయాడని నిర్ధారించడంతో కుటుంబీకులు కన్నీరు నీరుగా వెలిపించారు. బాలుడు అనుమానాస్పద మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ ఎన్ శేఖర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

గెలుపే లక్ష్యంగా దూకుడు పెంచిన టీడీపీ జాతీయనేత నల్లారి

ప్రకృతి సంపద దోచుకొంటున్న నాయకుల్ని తరిమి కొట్టండి

చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మహిళలు మహాశక్తిగా ఎదగాలి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు పెంక్షన్ 4వేలు ఇస్తాం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గంపై పట్టు బిగిస్తూ దూకుడు పెంచారు.పీలేరు మండలంలోని వేపుల బైలు గ్రామం కంచంవారిపల్లి, నగరి, చెరుకువారిపల్లి,మొటుకువారిపల్లి, మిట్ట పల్లి, కురవపల్లి,వరంపాటివారిపల్లిలో ఇంటింటా తిరిగి టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంచారు.ఆయనకు రైతులు, మహిళలు, గ్రామస్తులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొండలు, గుట్టలు, మాయం చేస్తూ ఇసుక, మైనింగ్ లాంటి ప్రకృతి సంపదను దోచుకొంటున్న వైకాపా నాయకుల్ని తరిమికొట్టాలని, తెలుగు దేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.అధికారాన్నిఅడ్డం పెట్టుకొని పట్టణం, గ్రామాల్లో ప్రభుత్వ, పోరంబోకు భూములతో పాటు కొండలు,గుట్టల భూములు కొల్లగొడుతూ. మైనింగ్,ఇసుక లాంటి ప్రకృతి సంపద,ప్రభుత్వ, ప్రజల సొమ్ము వందల కోట్లు దోచుకొంటున్నారని మండిపడ్డారు.అవి చాలక రైతుల పట్టా భూములపై కూడా పెత్తనం చలాయిస్తున్నారని అన్నారు.అక్రమ సంపాదనతో ఓట్లు కొనాలని ప్రయత్నిస్తున్న వారికి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో మోసపోయిన మహిళలు ఆర్థికంగా ఎదుగుదలే లక్ష్యంగా చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మహిళలు మహా శక్తిగా ఎదగాలన్నారు. టీడీపీ మహిళల కోసం చేపట్టిన "ఆడబిడ్డ నిధి" కింద18ఏళ్ళు నిండిన స్త్రీకు ప్రతి నెల 15,000వేలు,"తల్లికి వందనం" పథకం కింద ఇంట్లోఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి15,000వేలు, దీపం'పథకం ద్వారాఏడాదికి గృహిణీలకు 3సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, "ఉచిత బస్సు ప్రయాణం" ద్వారా మహిళలందరికి టికెట్టు లేని ప్రయాణంలాంటి సంక్షేమాలకు శ్రీకారం చుట్టనుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రెండువందలు ఉన్న పెంక్షన్ రెండు వేలు చేసింది చంద్ర బాబేనన్నారు.జగన్ రెడ్డి ఐదేళ్ల అధికారంలో రూ.1000ఇచ్చారని సంవత్సరానికి 250మాత్రమే ఇచ్చారని అన్నారు. టీడీపీఅధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు పెంక్షన్ అందిస్తామన్నారు.

టీడీపీ నేత కుప్పం రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి 30కుటుంబాలు

కేవీపల్లి నుండి టీడీపీలో30కుటుంబాలు చేరిక

సాదరంగా ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు నియోజకవర్గ పరిధిలో వైకాపా నుండి వరుస వలసలతో టీడీపీ రోజురోజుకూ పుంజుకొంటుంది.దీంతో వైకాపాకు వరుసగా షాకులు మీద షాకులు తాకుతున్నాయి.కేవీపల్లి మండలం నక్కల దిన్నెవడ్డిపల్లి నుండి సోమవారం రాత్రి రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి 30కుటుంబాలు నగిరిపల్లెలో చేరడంతో టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అందరిని సాధరంగా ఆహ్వానించి పసుపు కండువా కప్పి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిసమస్య కు పరిష్కార మార్గంతో పాటు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.మీ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతంచేస్తూ రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో కిషోర్ కుమార్ రెడ్డి గెలుపుతోపాటు చంద్ర బాబును ముఖ్యమంత్రి చేయడమే తమ కర్తవ్యంగా కష్టపడా లని కోరారు. చేరిన వారిలో కేశవ కుమార్ మనోహర్ వెంకటరమణ నాగార్జున భాస్కర భాను కొండయ్య వినోద్ ఆర్ కొండయ్య సూరిబాబు రాజాబాబు రామచంద్ర ఆదినారా యణ వెంకటరమణ మహాదేవ ప్రసాద్ నాగరాజు సత్యనారా యణ డి రమణయ్య కోటయ్య హరిబాబు కే వెంకటేష్ ఋషి కుమార్ తదితరులు ఉన్నారు.

నల్లారి కిషోర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వేపులపైలు పంచాయితీ, కంచంవారిపల్లి వరంపాటివారి పల్లి, మిట్టపల్లి గ్రామాలలో పర్యటించారు ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు, బీసీ నాయకులు వసంతాల రాజా,సునీత దంప తులు, చంద్ర,రెడ్డమ్మ దంపతులు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేసి టిడిపి- జనసేన తొలి మేనిఫెస్టో పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తమ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని వారు వ్యాఖ్యానించారు.

కారు ఢీకొని హోంగార్డు దుర్మరణం

విశాలాంధ్ర -మదనపల్లి : కారు ఢీకొనడంతో హోంగార్డు దుర్మరణం పాలైన విషాధాకర ఘటన మంగళవారం మదనపల్లి మండలంలో జరిగింది. తాలూకా సిఐ ఎన్.శేఖర్ కథనం మేరకు.. మండలంలోని వలసపల్లికి చెందిన కృష్ణయ్య(63) మదనపల్లిలో హోంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొంది ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఈ క్రమంలో సొంత పనుల నిమిత్తం బైకులో మదనపల్లికి వలసపల్లె నుండి వస్తుండగా మాం మధ్యలోని బసిన కొండ వద్ద కారు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడే దుర్మరణం చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న సీఐఎన్ శేఖర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు తొట్లి వెంకటరమణా రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి : నిగర్వి, స్నేహశీలి, సేవా దార్శనికుడు, ఉన్నత విద్యా వంతులు, అందరివాడు, పిలిస్తే పలికే నాయకుడు, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించే తొట్లి వెంకటరమణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియో జకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కొనియాడారు. ఉన్నత విద్యా వంతులైన ప్రముఖ న్యాయవాదిగా పేరుగాంచిన తొట్ల వెంకటరమణ రెడ్డి అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సంద ర్భంగా ఆయన స్వగృహంలో రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అభి మానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వెంకటరమణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లా డుతూ లీగల్ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటరమణ రెడ్డి వ్యవ హారశైలి, మాటతీరు, సేవా దృక్పథం ఎంతో బాగుంటుందని కొని యాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి వెంకటరమణ రెడ్డి తోకలిసి నడవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.సురేంద్ర రెడ్డి, చల్లానాని, ఈశ్వరమ్మ, మహబూబ్ పీర్, శామీర్, రవీంద్ర, బయ్యారెడ్డి, అమీర్ జాన్ పాల్గొన్నారు.

యాత్రా-2 డైరెక్టర్‌కు భూమి కేటాయిస్తే ప్రతిఘటిస్తాం

విశాలాంధ్ర-మదనపల్లి :హార్సిలీ హిల్స్‌లో యాత్రా-2 డైరెక్టర్ కు రెండు ఎకరాల భూమిని కేటాయించ కూడదని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారిని కలిసిన సిపిఐ,టిడిపి, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు మురళి, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కొన భాస్కర్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్‌లో ఇప్పటికే ఆ భూమిని క్రీడా శిక్షణ కోసం కేటాయించారన్నారు. అలాంటి ప్రభుత్వ విలువైన భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని ప్రభుత్వం చూడటం కరెక్ట్ కాదన్నారు. జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత ప్రచారం కోసం ప్రభుత్వ భూములు పంచిపెడితే ఊరుకోమని హెచ్చరించారు. కచ్చితంగ అడ్డుకుంటామని అన్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు హార్సిలీ హిల్స్ వెళ్లి అక్కడ భూమిని పరిశీలించి హడావిడి చేశారని,అధికారులను అడిగితే మాకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. అధికారులకు అధికారికంగా ఉత్తర్వులు లేకుంటే ఏవిధంగా భూమి పరిశీలన చేస్తారని ప్రశ్నించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేవని, ఆభూమి కేవలం క్రీడా శిక్షణ కోసం కేటాయించారని అందుకే ఉపయోగించాలన్నారు. సినిమా డైరెక్టర్లకు ఎందుకు కేటాయిస్తామని అలాంటి అపోహలు ఏమి పెట్టుకోవద్దండి అనారు. ఈ కార్యక్రమంలో ప్రజాపతి నేషనల్ ఫైటర్, నాయకులు రాజారెడ్డి, వెంకటేష్, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు పంచాయతీలలో పనులు

విశాలాంధ్ర-రామసముద్రం : ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామ పంచాయతీలలో నిధులు ఖర్చులు పనులు జరగాలని అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ డిపిఓ ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె రామసముద్రం మండలంలో పర్యటించారు. మండల కేంద్రమైన రామసముద్రంలో సంపద కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కి మంజూరు అయిన నిధులు వీధి లైట్లు, విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్ర జీతాలకు ఖర్చు చేయాలని సూచించారు. మార్చి నెలాఖరుకు 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. అలాగే ఇంటిపన్నులు ఈనెలాఖరుకు 90%వసూలు చేయవలసినదిగా పేర్కొన్నారు. అలాగే అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల పీలేరు శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-పీలేరు: రేగళ్ల గ్రామం పీలేరు మండలంలో డాక్టర్ సాదిక్ భాషా , లక్ష్మయ్య జెవిఓ, ఆధ్వర్యంలో జి. జ్ఞానేంద్ర, ఎస్ వినాయక్ కుమార్, ఎం మోహన్, శంకరయ్య సహకారంతో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెలోనిక్స్, ఎండ్రో ఫ్లాక్సిన్, పెండిస్టంట్ ట్యూబ్స్ ట్రై బెవటే, యూరోఇన్, విటమిన్ ఎ, డి, ఏ 3, మినరల్ మిక్చర్, డి 5, సెలైన్, వగైరా మందులు దాదాపు 200 పశువులకు వినియోగించబడినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ సంఘం పీలేరు శాఖ ఆర్థిక సహకారంతో నిర్వహించారు. అధ్యక్షులు వి. చంద్రారెడ్డి, కార్యదర్శి జి. ఎర్రమరాజు, పి. కృష్ణయ్య, శ్రీ నరసింహారెడ్డి, ఆంజనేయులు, సీతారామ రాజు, ఎన్. రామచంద్రయ్య ,బి. జనార్ధన్ ,పి .నారాయణ రెడ్డి ,ఎం. వెంకటరమణల సహకారంతో నిర్వహించబడినది. గ్రామ ప్రజలు సిద్దారెడ్డి సహకారం అందించారు.

వైవియులో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విద్యాలయం ప్రాంగణంలోని పాత ఆర్ట్స్ బ్లాక్ లో నూతన ఆర్‌ఓ ప్లాంట్ ను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కులసచివులు ఆచా ర్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఉప కులపతి ఆచార్య చింత సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో తాగునీరు నిత్యం అందరికీ అందుబాటులో ఉండేలా శుద్ధ జల ప్లాంటును ప్రారంభించామన్నారు. ఇప్పటికే విశ్వవిద్యాల యంలోని 9 ఆర్వో ప్లాంట్ ఉన్నాయని ఇది పదవది అన్నారు. దీని ఏర్పాటుకు జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) రు. 1.20 లక్షల ఆర్థిక సహకారం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైవీయూ ప్రధాన ఇంజనీరు ఎం.రాజశేఖర్ రెడ్డి, ఇంజనీరు కె. రామచంద్ర రెడ్డి, ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు, వై వి యు ఆచార్యులు ఎంవి శంకర్, కేవీఎస్ కృష్ణా రావు, డాక్టర్ రామకృష్ణ, డా శ్రీనివాస గౌడ్, ట్రాన్స్పోర్ట్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర- కడప: హ్యాపీ కిడ్స్ కరెస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుడుముల రామ్ ధ్రువ సాయి తేజ్ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో 99.38 సాధించగా, భారతి హైస్కూలు కరెస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి కుమా రుడు ముక్కర సాత్విక్ జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో 99.61 సాధించి సత్తాను చాటారు. సిద్దవటం మండలంలోని మాధవరం -1 హ్యాపీ కిడ్స్ పూర్వ విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ర్యాంకు సాధించడం పట్ల హ్యాపీ కిడ్స్ కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థికి అభినందనలు తెలిపారు. అలాగే సిద్దవటంలోని శ్రీ భారతి హై స్కూల్ పూర్వ విద్యార్థి జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో 99.61 ర్యాంకు సాధించడం జరిగినదని ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తమ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యను ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల యందు అందించడం ద్వారా జేఈఈ మెయిన్స్ లో వారు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఝరికోన ప్రాజెక్టు కాల్వలకు మోక్షం లేదా?

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు
ఝరికోన ప్రాజెక్టు నీరు సద్వినియోగం కోసం...మొరవ మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి కరువు ప్రాంతమైన మండల రైతుల కు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహ క ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు 14 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు ఇప్పట్లో ఝరికోన ప్రాజెక్టు కాలువల కు మోక్షం లేనట్టు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుండి 14 సంవత్సరాల్లో పూర్తిస్థాయి లో నిండి మొరవ రావడం రెండు, మూడు సార్లు మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగానే మిగిలిపోయాయి ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి లోని ఎగువ ప్రాంతాలు అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండు పల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభిం చారు. 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి 14 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వ లు లేక ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు సుం డుపల్లి మండలం సంబేపల్లి మండలా లకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంత ప్రజా ప్రతి నిధులు పట్టించుకోకపోవడం దారుణం అని పరువు అంటున్నారు.

కాలువల నిర్మాణం ఎప్పుడో...?: అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించు కున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకో గానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్ల పేరుతో తీసుకెళ్లిపోయారు దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచి పోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండ లంలోని రైతులకు ఎంతగానో ఉపయోగక రంగా ఉంటుంది మండలంలో చాలా గ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

2024 ఎన్నికలే టార్గెట్..

ప్రధాన పార్టీలు హోరా హోరీ.!- నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన
పోటా పోటీ కార్యక్రమాల నిర్వహణ- ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న సార్వత్రిక 2024 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ నాయకులు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీతో పాటు, ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. నియోజకవర్గాలపై క్యాడర్ దృష్టి సారించి పోటాపోటీగా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబునాయుడు పర్యటించగా, యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర నిర్వహించారు. అన్నమయ్య జిల్లా నూతన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చమర్తి జగన్మోహన్ రాజు గెలుపే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు.బీజేపీ సైతం రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పురంధేశ్వరి రాజంపేటలో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి అధికార పార్టీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇలా ఎవరికి వారి జిల్లాలో పర్యటిస్తూ.. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకున్న యల్లటూరి శ్రీనివాసరాజు నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ బలోపితానికి కృషి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇలా ఉమ్మడి కడప జిల్లాల పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది.ఉమ్మడి కడప జిల్లాల్లో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. వచ్చే ఎన్నికలే టార్గెట్ గా ముందుకు పోతున్నాయి. అధికార పార్టీని ఢీ కొట్టేందుకు టిడిపి, జనసేన కలిసి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాలపై నేతలు ప్రధాన దృష్టి కేంద్రీకరించి, ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు క్యాడర్ పై దృష్టి పెట్టి కార్యక్రమాలు చేస్తున్నాయి. ఇప్పటి నుంచే ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రతిపక్ష టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో కడప మరియు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టును సందర్శించగా, యువగళం పేరుతో నారాలోకేష్ ఉమ్మడి కడప జిల్లాలో పాదయాత్ర చేపట్టారు. ఇక బీజేజీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజంపేటలో బిజెపి నేతలతో కలిసి సమావేశం నిర్వహించి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఇక అధికార వైసీపీ నేతలు ఎక్కడి క్కడ నియోజకవర్గాల పై దృష్టి సారిస్తున్నారు. అంతే కాదు జనసేన కూడా నిత్యం ప్రజల్లో ఉండేందుకు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహి స్తూ జనసేన గెలుపే లక్ష్యంగా భారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలా రాజకీయ పార్టీలు ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుండటంతో జిల్లాల్లో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కు తోంది. అధికారా వైసీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ క్యాడర్ కు నమ్మ కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీకి తిరుగు లేదనే విధంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. వైసీపీ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాల పంపిణీలో నేరుగా పాల్గొన్నారు. వీరికి ధీటుగా ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. పార్టీబలోపేతంతో పాటు వచ్చే ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టారు. క్యాడర్ ను కదిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాల్లో చంద్రబాబు, లోకేష్ కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఆపార్టీశ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లాల్లోని నేతలు, కార్యకర్తలను కలుపుకుని నియోజకవర్గాల పరిధిలో బలోపేతం చేయాలని దృష్టి పెట్టారు. టీడీపీ నేతలు ఒకేతాటి పై నడుస్తుండటంతో కార్యకర్తల్లో మనోస్థైర్యం పెరుగుతోంది. వచ్చే ఎన్నికలకు పదును పెట్టాలని సూచిస్తున్నారు. అంతే కాదు చేరికలపైన దృష్టి పెడుతున్నారు. బలమైన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా అధికార వైసీపీ నేతలు సైతం ధీమాతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం త మదేననే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల్లోని నియోజకవర్గాలంతా కలియ తిరుగుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యల పై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో పింఛన్లు ఆగిపోయిన వారందరికీ తిరిగి పెన్షన్ వచ్చేలా అధికార పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఓ వైపు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా నియోజకవర్గాలలో అన్ని పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లాల్లో రాజకీయ పార్టీలు అప్రమత్తం అవుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తలపడేందుకు వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నాయని చెప్పడంలో

జేఈఈ మెయిన్స్‌లో నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి టి.దినేష్ ప్రభంజనం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : ప్రకటించిన ఐఐటి జేఈ మెయిన్స్ ఫలితాలలో 100 పర్సెంటేజ్‌తో టి.దినేష్ అనే విద్యార్థి ప్రభంజనం సృష్టించాడు. కడప నగరం ఎన్జీఓ కాలనీలోని నారాయణ ఒలంపియాడ్ అండ్ కో పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒలంపియాడ్ అండ్ కో ప్రోగ్రాంలో చదివిన టి. దినేష్ అనే విద్యార్థి ఇంతటి ఘన విజయాన్ని సాధించడం నారాయణ విద్యాసంస్థలకే గర్వకారణం. కడప జిల్లా నారాయణ పాఠశాలల ఎ.జి.ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయానికి కారకులైన ఉపాధ్యాయులను అభినంది స్తూ, అనునిత్యం అనుసరించిన విద్య ప్రణాళికలు, నిరంతర పరీక్షల నిర్వహణ, అభ్యసన నారాయణ విద్యా సంస్థల అనేక విజయాలకు కారణమని కొనియాడి, విద్యార్థికి, తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే పాఠశాల ఆర్.ఐ. కిరణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థికి, తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపి అభినందించారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణంలో కిడ్నీ బాధితుడికి ఎస్ఐ అరుణ్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. పులి వెందుల పట్టణం నగరిగుట్టలో నివసిస్తున్న నంద్యాల నారాయణరెడ్డి అను వ్యక్తి గత కొంత కాలంగా రెండు కిడ్నీలు దెబ్బతినడంతో ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెడ్డి కమ్యూనిటీ సొసైటీ వారు నారాయణరెడ్డి వైద్యం కోసం కొంత ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎస్ఐ తన వంతు సాయంగా రూ.5వేలు ఆర్థికసాయాన్ని నారాయణరెడ్డి భార్య పద్మావతికి అందజేశారు. ఎర్రిపల్లి సర్వోత్తమరెడ్డి ద్వారా పంపిన ఆర్థికసాయాన్ని స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో ఆర్‌సిడిఎస్ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆర్‌సిడిఎస్ పిలుపు మేరకు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డి సోదరుడికి ఆర్థికసాయం అందించి చేయూతనందించిన ఎస్ఐ అరుణ్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్‌సిడిఎస్ ముందుంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్‌సిడిఎస్ నియోజకవర్గ నాయకులు రఘునాథరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : టౌన్‌లోని 17వ వార్డులోని లక్ష్మీనగర్ పగడాలపల్లి 94,95,96 బూత్‌ల పరిధిలో మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు, నియోజ కవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయు డు అధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, మాజీ ఎంపిటిసి ఇంచార్జీ బత్తిన ఆనంద్ యాదవ్, ఆసుపత్రి అభివృద్ధి మాజీ కమిటీ సభ్యులు అంకిపల్లె భువనేశ్వర్,ఐ టిడిపి వలిమి కుమార్ తదితరులు చేపట్టిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఓటర్ల జాబితాలో ఓటు ఉందా లేదా అడిగి ఓటర్ జాబితా వెరిఫికేషన్ చేసి లేకుంటే తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవా లని సూచించి వస్తున్నారు. టిడిపి బూత్ ఇంచార్జి లు అంకిపల్లె మధు, షేక్ గౌస్, తెలుగుయువత నాయకులు మణి,హెమ్ సర్వజ్ఞ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్ పాలనంతా అప్పులమయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లె: జగన్ పాలనంతా అప్పులమయ మైందని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లెలో మంగళ వారం ఆయన మీడియాతో మాట్లా డుతూ జగన్ పాలనలో అప్పులు ఫుల్– అభివృద్ధి నిల్.. అలాగే సంక్షోభంలో సంక్షేమంగా మారిందన్నారు. 1956 నుంచి 2014 వరకు 58 సంవత్సరాలలో నీలం సంజీవరెడ్డి మొదలుకుని నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి వరకు 16 మంది ముఖ్యమంత్రుల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలన్నారు.2014 నుంచి 2019 వరకు చంద్రబాబు చేసిన అప్పు లక్షకోట్ల రూపాయలన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత 4సంవత్సరాల 9నెలల కాలంలో చేసిన అదనపు అప్పు 8లక్షలకు పైగా ఉందన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి పడకేసిందన్నారు. నిధుల కొరత కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగలేదన్నారు. నిర్వహణకు కూడా నిధులు లేవని ఆరోపించారు. దీని పర్యవసానమే అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు మృత్యు కూపంలా మారాయన్నారు. సంక్షే మం మేడి పండు చందంగా తయారైందన్నారు. ఇచ్చేది గోరం తైతే లాక్కునేది కొండంత అన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాల ద్వారా ఇస్తున్న సొమ్ము నాన్నబుడ్డికి చాల్లేదన్నారు. ఇక నిత్యావసరాల ధరలు, కరెంటు, బస్సు చార్జీలు విపరీతంగా పెరిగాయయ్యన్నారు. సామాన్యులు కొనుగోలు చేయలేని స్థాయికి పెరిగిపోయాయని తెలిపారు.

తులసిరెడ్డిని కలిసిన అన్వర్: కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన డాక్టర్ అన్వర్ వేంపల్లెలో డాక్టర్ తులసిరెడ్డిని కలుసుకున్నారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్‌గా దాదాగాంధీ నియమితుల య్యారు. ఆ మేరకు నియామక పత్రాలను మంగళవారం వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో తులసిరెడ్డి చేతుల మీదుగా అన్వర్ అందుకున్నారు. మైనార్టీలలో కాంగ్రెస్ సానుకూలత వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్వర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

టీడీపీలో పలు కుటుంబాలు చేరిక

సేవకుడిలా పనిచేస్తా : భూపేష్

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని కల మల్ల గ్రామం కృష్ణానగర్‌కు చెందిన సుమారు 50 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి. జమ్మల మడుగు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి వీరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడంతో పాటు తెదేపా ముందస్తు ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని భావించి పార్టీలో చేరామన్నారు. భూపేష్ మాట్లాడుతూ పార్టీలో పాతవారితో పాటు నూతనంగా చేరిన వారికి సముచిత స్థానం దక్కేలా చూస్తానని హామీ ఇచ్చారు. నాయకుడిగా కాకుండా సేవకుడిలా ప్రజా సమస్యల పరిష్కారానికి పునరంకిత మవుతానని ప్రకటించారు. పార్టీలో చేరిన వారు మల్లికార్జు న్, సానా సూర్యనారాయణ, గురప్ప, దంతం సురేష్, శివయ్య, కల్యాణ్, నాగేంద్ర, సురేష్, వెంకటరమణ, చిరంజీవి, గోవిందు, మునెయ్య, సింహ రాయల్, బుజ్జి, రమణ, జమాల్‌బాష, రసూల్ బాష, రాము, చెన్న కృష్ణారెడ్డి, నరసింహులు, అంజి, బాలయ్య, కుళాయ ప్ప, రామాంజ నేయులు, రంగనాయకులు, వంశీ, బయన్న, సాయి కుమార్, సాన సిద్ధు, కృష్ణ, అశోక్, సాయితేజతో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డితో పాటు మండల బాధ్యులు మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు రాంప్రసాద్, కుమార్ రాజ, శివకుమార్, రవికుమార్, వెంకటేష్, చంద్ర, లోకేష్‌రెడ్డి, వెంకటకృష్ణ, శివశంకర్‌రావు, రంగనాయకులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మనోహర్, సుధాకర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, విజయశేఖరరెడ్డి, రాజశేఖర్, విద్యాసాగర్ రెడ్డి, సుబ్బరాయుడు, సిరిగిపల్లె మధు, వజీర్, శీను, జనసేన సుబ్బు, నారాయణ స్వామి, సున్నపురాళ్లపల్లె దస్త గిరి, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో భూముల కేటాయించండి

హార్సిలీ హిల్స్ భూముల జోలికొస్తే ఊరుకోం: విపక్షాలు,ప్రజాసంఘాల మండిపాటు

విశాలాంధ్ర –బి.కొత్తకోట: తన సొంత డబ్బా ప్రజలకు చూపించడానికి యాత్ర–2 పేరిట ఒక సినిమా తీసిన దర్శకుడు మహి వీ రాఘవ కు సొంత స్టూడియో నిర్మించడం కోసం,ఆంధ్ర ఊటీగా పేరు గాంచిన హార్సిలీ హిల్స్ నందు, రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా ధారాదత్తం చేయడం జగన్ సర్కారుకు తగదని బి.కొత్తకోట మండలంలోని విపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాలు మండిపడ్డాయి. అదేవిధంగా తన సొంత ఇడుపులపాయలో యాత్ర టు సినిమా దర్శకులకు భూములు కేటాయిస్తే అక్కడ మరింత అభివృద్ధి చెందుతుందని వారు ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట టిడిపి,కాంగ్రెస్,సిపిఐ, జనసేన, వీసీకే, ఏఐటియు సి, బాస్ తదితర ప్రతిపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో "ధర్నా" నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి.కృష్ణప్ప, నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి,వీసీకే పార్టీ నాయకులు ఎస్. నరసింహులు(సచిన్), జనసేన పార్టీ మండల అధ్యక్షులు రామా నుజులు, ఏఐటియూసీ మండల అధ్యక్షులు జి.రఘు నాథ్,లి తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలోని క్రీడాకారుల ప్రోత్సా హం కోసం అంటూ "ఆడుదాం ఆంధ్ర" అనే పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి, డప్పు కొడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన మంత్రివర్గం క్రీడాకారుల పట్ల గాని ఏ మాత్రం జగన్ సర్కార్ కు చిత్తశుద్ధి ఉన్నాతన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని క్రీడాకారుల శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల రెవెన్యూ అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకృష్ణారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి డి.చిన్న రెడ్డప్ప,ఎం.అష్రఫ్ అల్లి,టిడిపి నాయకులు టి. పద్మనాభం,షఫీవుల్లా, శత్రుజ్ఞ, రమణమ్మ, రవీంద్ర యాదవ్, నారాయణస్వామి, వెంకటరమణ లు,జనసేన పార్టీ నాయ కులు ఎస్.సయ్యద్ బాషా,బాస్ నాయకులు ఎస్.శ్రీనివా సులు, వెంకటేష్, నవీన్,కిరణ్, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గంగులప్ప, నారాయణ స్వామి, లక్ష్మన్న, ఖాదర్ బాషా , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటి, జేఈఈలో సత్తా చాటిన రీజెన్సీ నలంద విద్యార్థులు

విశాలాంధ్ర – రాజంపేట : సోమవారం ప్రకటించిన జాతీయ స్థాయిలో జరిగిన ఐఐటి, జెఈ ఈ మెయిన్స్ 2024 ఫలితాలలో రీజెన్సీ నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి సత్తా చాటారని సీఈఓ విజయ్ చందు మంగళ వారం ఒక ప్రకటనలో తెలి పారు. వై. బ్లిషన్ 88 శాతం, పి.ఫవాజ్ ఖాన్ 75 శాతం మార్కులతో విజయం సాధించారని తెలిపారు. ఎంతటి విజయం సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.ఎన్ నాయుడు అభినందించారు. సీఈఓ విజయ్ చందు మాట్లాడుతూ పోటీ పరీక్షల పట్ల తమ కళాశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించిన కళాశాల అధ్యాపకులను ప్రిన్సిపాల్ బి.వి నరసయ్య అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ, మైనార్టీ సెల్ కడప జిల్లా అధ్యక్షుడిగా అన్వర్

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా అన్వర్ ను కాంగ్రెస్ పార్టీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, మైనారిటీల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీనే అని, పార్టీ కోసం కష్టపడినందుకు తనకు తగిన గుర్తింపు లభించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిలకి, పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డికి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీకి, జిల్లా అధ్యక్షులు శ్రీరాములుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కడప జిల్లాలో మైనారిటీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని నూతన జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి కు ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డిసూచించారు. మంగళవారం రాయచోటిలో ఎంఎల్‌ఏని గౌరవ ప్రదంగా నూతన డిఈఓ కలిశారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలును పటిష్టంగా నిర్వహించాలని సూచించారు.ఎడి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.